పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్



2లో



# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్



3లో



Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 125 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 03 మే 2025




## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

● 8న ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

- ☛స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- ☛అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- ☛60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు
- ☛ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- ☛అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- ☛చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- ☛అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- ☛అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం



**అమరావతి,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయ పడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి వివరాలు 2లో



### సిడబ్ల్యూసి భేటీ.. పహల్గాం దాడి,

## కులగణనపై తీర్మానం!

**ఢిల్లీ,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో నిర్వహించిన సిడబ్ల్యూసి సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో రెండు తీర్మానాలు చేసింది. ముందుగా కులగణనపై కాంగ్రెస్ పార్టీ వాచ్‌డాగ్ పాత్ర పోషించాలని తీర్మానం చేసిన సిడబ్ల్యూసి.. తర్వాత పహల్గామ్ ఉగ్రదాడిపై తాత్సారం చేయకుండా, వెంటనే యాక్షన్‌లోకి దిగాలని మరో తీర్మానం చేసింది. కులగణనను పారదర్శకంగా చేయాలని కాంగ్రెస్ కేంద్రాన్ని డిమాండ్ చేసింది. కాగా తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని.. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఊహించని విధంగా మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టనున్నట్లు ప్రకటించింది. దీనికి కేంద్ర కెబినేట్ కూడా ఆమోదం తెలిపింది.

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో

# కాంగ్రెస్ నేతల భేటీ

- బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు



**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లుబిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం:మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థను తన దగ్గర పెట్టుకొని కెసిఆర్ సర్వనాశనం చేశారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో మంత్రులకు పవర్ లేదని, స్వేచ్ఛగా సమీక్ష చేసుకునే పరిస్థితి ఉండేది కాదని ఆయన గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఒక్క మంత్రిని కూడా సరిగా పనిచేయనీయ లేదని ఆయన ఆరోపించారు. సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరాలు 2లో

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

- ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
- బిజెపితో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక



**సంగారెడ్డి,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా వివరాలు 2లో



## చేనేత కార్మికుల సమస్యలను కెబినేట్‌లో చర్చిస్తాం: తుమ్మల

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయం, చేనేత శాఖలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రాంతం భూదాన్ పోచం పల్లి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ లాగే.. నేతన్నలకు కూడా రుణమాఫీ చేస్తున్నామని

వివరాలు 2లో

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

- ☛భూ సేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం
- ☛అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ పక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయా న్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక

శనివారం 03 మే 2025

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం:మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి వల్ల 70 శాతం ప్రజలకు ఉపయోగం జరిగినా తాము సక్సెస్ అయినట్లే అని ఆయన చెప్పారు.భూ భారతిలో కొత్త సాఫ్ట్‌వేర్ రాబోతోందని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరగదని, జరగనివ్వనని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలో సర్వేయర్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. జూన్‌లో సర్వే మ్యాప్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రిజిస్ట్రేషన్లు చేస్తామని ఆయన వెల్లడించారు. సర్వేయర్ల కోసం 6 వేలు దరఖాస్తులు వచ్చాయని వాటిని భర్తీ చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు సర్వేయర్లతో భూముల సర్వే నిర్వహిస్తామని, ప్రభుత్వ పర్యవేక్షణ సైతం ఉంటుందని ఆయన చెప్పారు.

# చేనేత కార్మికుల సమస్యలను కెబినేట్‌లో చర్చిస్తాం: తుమ్మల

(మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. ఐఎహెచ్ టిని భూదాన్ పోచంపల్లిలో నిర్మిస్తామని తెలియజేశారు. చేనేత కార్మికుల సమస్యలను కెబినేట్ లో చర్చిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలతో పోచంపల్లి మండలంలో రైతు భరోసా రాలేదన్నారు. త్వరలోనే రైతు భరోసా అర్హులైన వారి ఖాతాలో జమ అవుతుంది తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ఎసిబి అదుపులో గొర్రెల స్కామ్ నిదింతుడు

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటు-న్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

**- దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి**

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు- తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు. ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడు తుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జులు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**• నేటి నుంచి 21వరకు దరఖాస్తులు**

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

**• అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి**

**హైదరాబాద్,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది.

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశీటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

**• పాలమూరు-రంగారెడ్డిపై అడ్గు ముందు పడదే**

**• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం మాతృద్రోహం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టె-డు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీ-డీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆ కాంట్రాక్టును ప్రారంభించకపోవడానికి అక్కడి రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందేమో అనిపిస్తోందని అన్నారు. ప్రాజెక్టు కోసం 27,000 ఎకరాల భూసేకరణ జరగగా, కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలివున్నాయని తెలిపారు. ప్రజలకు పాలమూరు ప్రయోజనాలు త్వరగా అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు నిపుణుల కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. డిండి పనులను హడావిడిగా ప్రారంభించడం అనవసరం. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును నీటి పారుదల శాఖ మంత్రి ఎందుకు సమీక్షించడం లేదని నిలదీశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టాల్సిన సమయంలో, జూరాల నుంచి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టడం అనేది కక్షసాధింపు చర్య అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జూరాలలో నీరు వదులుకోవడం వల్ల ప్రాజెక్టు డిజైన్ ప్రమాదంలో పడుతుందని, అల్మట్టిలో నీళ్లు నిలుపుకునే అవకాశం తక్కువ అని అన్నారు. ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.32 వేల కోట్ల వ్యయం జరిగిందని, 90 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అంగీకరించారని గుర్తు చేశారు. జరిగిన పనులకు అభినందనలు చెప్పే ముందు, మిగిలిన వాటిని పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలంటూ డిమాండ్ చేశారు. సాగునీళ్లు ఇవ్వడం లేదు, పంటలు కొనడం లేదు. రైతులకు బోనస్ ఇవ్వలేదు. రుణమాఫీ సగం కూడా కాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రూ.లక్షా 70 వేల కోట్ల అప్పులు చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడడం ఆక్షేపణీయమైనదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు, హైడ్రా వంటి మంచి అవకాశాలను ధ్వంసం చేశారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆయన విమర్శలు గుప్పించారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి..

**• మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు**



**పరకాల, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు కోరారు. మండల కేంద్రంలో గత ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేయగా పరకాల నియోజకవర్గంలో కొత్తగా నడికూడ మండలాన్ని మాజీ ఎమ్మె ల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నడికూడ మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మండల కేంద్రానికి 14 గ్రామ పంచాయతీల ప్రజలు రాక పోకలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డబుల్ రోడ్డు మంజూరు చేశారు. రోడ్డు వెడల్పులో ఇరువైపు లా ఇండ్లు కోల్పోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాంక్షన్ ఇవ్వడం జరిగింది. వీరిలో పది మంది ఇండ్లు కట్టుకున్న వారికి డబ్బులు కూడా మంజూరయ్యాయి. అయితే మిగతా 55 ఇండ్లు ఆర్థిక పరిస్థితుల వల్ల నిర్మించలేదని, ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో బిల్లులు మంజూరు కాలేదన్నారు. దీనితో ప్రభుత్వం మారడం వల్ల వాటిని నిలిపివేశారని, ఇండ్లు కోల్పోయిన బాధితులు అద్దె ఇండ్లలో భారంగా జీవితాన్ని నెట్టుకొస్తున్నారని, మండల అభివృద్ధికి సహకరించి ఇండ్లు కోల్పోయిన బాధితు లకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అండగా ఉండి, వెంటనే స్పందించి ఇందిరమ్మ ఇండ్లలో మొదటి విడత ఇండ్లు మంజూరు చేసి వారిని ఆదు కోవాలని తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ఒక ప్రకటనలో కోరారు.

# కార్మిక ఐక్యతకు నిదర్శనం మేడే

**• 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ - సయ్యద్ రజాలి**



**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మికులు, కర్షకులు, అసంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మేడే అని, ఇది వారి ఐక్యతకు నిదర్శనమని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి అన్నారు. గురువారం రాత్రి కాజీపేట 63వ డివిజన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కాజీపేట శాఖ, ఆరుట్ల రామచంద్రారెడ్డి కాలనీలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ – సయ్యద్ రజాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కాజీపేట శాఖ నూతన కమిటీని, అలాగే ఇటీవల 'దళితరత్న అవార్డు" పొందిన ఎమ్మార్పీఎస్ నేత, రేణు కుంట్ల మహేష్ ను కార్పొరేటర్ విజయశ్రీ–రజాలి, నేతలు సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ విజయ శ్రీ–రజాలి మాట్లాడుతూ.. కార్మికులు, కర్షకులతోనే ప్రపంచం ముందుకు నడుస్తోందని, అభివృద్ధిలో అసలైన శ్రమజీవులు కార్మికులు అని, వారి అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఆమె అన్నారు. కార్యక్రమానంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూరి మనోహర్, రామగిరి శ్రీనివాస్, గబ్బెడ శ్రీనివాస్, వామంచ సారంగపాణి, సిపిఐ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు, కాలనీ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్



**నడికూడ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై ఇటీవల దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు నాగుర్ల శ్రీనివాస్, వెంకటేష్, నాగేష్ లను పార్టీ నుంచి పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సస్పెండ్ చేసినట్లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల చిన్ని ఒక ప్రకటనలో తెలిపారు. వారు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినట్లు ఆరోపణలు రావడంతో పాటు క్రమశిక్షణ మరచి పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించినట్లు తెలిపారు. నర్సక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జూంక జువ్వ కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ తీర్మానించిన కాపీని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహల్రావుకు తీర్మానం కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సక్కపల్లి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి తలగంప రాజు, గుర్రాల సామా రెడ్డి, కోడెపాక ఐలయ్య, తలగంప రవి, తిప్పర్తి వాసుదేవరెడ్డి, తుమ్మ రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల విద్యార్థులకు విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

**• స్పోర్ట్స్ స్టేడియంలో కనీస వసతులు కల్పించాలి, జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల విజ్ఞప్తి**

**• పిఆర్టియు తెలంగాణ నేత ఆర్కే వెంకటేష్**



**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేసవి సెలవులలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో 30 రోజులు నిర్వహించే వివిధ రకాల ఆటలు, జిమ్నాస్టిక్స్ వంటి అనేక రకాల ఈవెంట్స్ లో కడు పేదరికంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ ప్రాంతంలో ఉండరని, వారు గ్రామీణ ప్రాంతం నుండి దాదాపు 30 –40 కిలోమీటర్లు రోజు ఉదయాన్నే వచ్చి ఇక్కడ ఈవెంట్స్ లో శిక్షణ పొంది, తిరిగి వారి గ్రామానికి వెళ్లడం రాత్రి–పగలు చాలా ఇబ్బంది కలుగు అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఆర్థికంగా కానీ, విద్యార్థులు వేసవి తాపానికి తట్టుకోలేకుండా ఎన్నో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, సకాలంలో రావడానికి కూడా మానసికంగా గాని ఉండరు. ఎన్నో ప్రభుత్వాలచ్చిన గ్రామీణ ప్రాంతంలో చదివే ప్రభుత్వపాఠశాలల విద్యార్థుల యొక్క విద్యా మరియు మానసిక ఉల్లాసానికి తోడ్పడే ఆట పాటలకు దూరమవుతు న్నందుకు ఎంతో ఆందోళనగా ఉందని పిఆర్టియు నేత వెంకట్ తమ మనోభావాన్ని వ్యక్తం చేశారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి అవుతారని, వారి దగ్గర నయా పైసా ఉండదు, కాబట్టి వారికి ఇక్కడే అన్ని రకాల వసతితోపాటు,హాస్టల్ సౌకర్యం కల్పిస్తూ వారికి చేయూత అందిస్తే రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పేరును నిలబడ తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆటలలో,విద్యలో మానసిక సామర్థ్యాలు పెంపొందించి అత్యున్నత స్థాయికి చేరుకుంటారన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు సహాయ సహకారాలు అందించవలసినటు వంటి బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఉద్యోగ సంఘ నేతలు ముఖ్యంగా పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కారి వెంకటేష్,విద్యార్థుల తల్లిదండ్రులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, హనుమకొండ జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యేలకు, ఎంపీకి, స్పోర్ట్స్ అథారిటీకి తమ విజ్ఞప్తులను పత్రికాముఖంగా విలేకరులకు తెలియజేస్తున్నారు.

# 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మోషన్ కాలేజీలో ఉచిత విద్య

**• మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే మోషన్ కాలేజ్ లక్ష్యం**

**• మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ప్రకటించిన పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంచి సువర్ణవకాశం. ఐఐటి, మెడికల్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్యా సంస్థ అయినా కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటి–జేఈఈ, నీట్ జూనియర్ కళాశాల హన్మకొండ నందు విద్యార్థులు అడ్మిషన్ పొంది, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఐటి, మెడికల్ సీట్లను సాధించడమే లక్ష్యంగా హన్మకొండలోని నయీం నగర్ లో కోటా రాజస్థాన్ నుండి ఏర్పడ్డ మోషన్ కాలేజీలో నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అదే విధంగా 10వ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే మోషన్ కాలేజీ లక్ష్యమన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మోషన్ కాలేజీలో ఉచితంగా అడ్మిషన్ ఇస్తామని తెలిపారు. 10వ తరగతిలో 560 మార్కుల పైన సాధించిన విద్యార్థులకు 100% శాతం ఫీజులో రాయితీ, 540 నుండి 560 మార్కులు వస్తే 60% శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 520 నుండి 540 మార్కులు వస్తే 50 శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 500 నుండి 520 మార్కులు వస్తే 25% శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.

# 47వ డివిజన్‌లో దోమల మందు పిచికారి



**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట పట్టణ 47వ డివిజన్ డీజిల్ కాలనీ మసీదు ప్రాంతం నుండి రైల్వే ప్రహరీ గోడ పక్కన నుండి పాముల ఎల్లయ్య ఇంటిదగ్గర నుండి మళ్ళీ డిజిల్ కాలనీ మసీదు వరకు శుక్రవారం సాయంత్రం 7:00 గంటలకు దోమల మందు పిచికారి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు రాజ్ మహమ్మద్ పొడిశెట్టి జార్జి జవాజి నరేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎమ్ ఎస్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి,మే 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని కాంటాయపాలెం రోడ్డులోని ఎంఎస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారంముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూయువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరం. ఆటల ద్వారా కేవలం ఆరోగ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు కూడా పెంపొందుతాయి. ఈ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుతో స్థానిక యువతకు క్రీడల పరంగా ఒక మంచి వేదిక లభించింది. యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఉపయోగపడాలి. గ్రామీణ స్థాయిలో కూడా క్రీడలకు ప్రోత్సాహం కల్పించడం మా లక్ష్యం..భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని క్రీడా వేదికలు ఏర్పాటు చేయడమే కాకుండా, యువతకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు మేము కృషి చేస్తాము, అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పలువురు నాయకులు, యువత, అభిమానులు పాల్గొన్నారు.



# కాపులు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి: ఉప్పుల ఆంజనీ ప్రసాద్..

**రామడుగు, మే 02 (పిసీడబ్ల్యూ న్యూస్):** కాపులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం లీగల్ సెల్ కమిటీ మెంబర్ ఉప్పుల అంజనీ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలం షానగర్ గ్రామంలోని వరలక్ష్మి కళ్యాణమంటప వేదికలో మండల మున్నూరు కాపు సంఘం ఐక్యవేదిక కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాపులను ఉద్దేశించి అంజని ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర దేశ రాజకీయాల వరకు సామాజికంగా ఆర్థికంగా కాపులు ఎదగాలని వారి పిల్లల ఉన్నత విద్య వైద్యం కోసం ప్రతి ఒక్క కాపు కృషి చేయాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మున్నూరు కాపులను సత్కరించి మండలం కమిటీ తీర్మానం కుల సంఘాల భవనాలు విద్యార్థుల బాగోగుల పై చర్చించుకోవడం జరిగింది. అదేవిధంగా గెలిచాల గ్రామానికి చెందిన పూదా రి తిరుపతి రామడుగు మండల మున్నూరు కాపు భవన నిర్మాణాని కోసం ఐదు లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. చొప్పదండి నియోజక వర్గం మండల సమన్వయకర్త కోల రమేష్ సైన్ల నర్సింగ్గం తోట సత్యనారాయణ మోడీ రవీందర్ బక్క శెట్టి నరసయ్య తోట కృష్ణ కర్ణాకర్ కొత్త అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిజియోథెరపీ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం



**రామడుగు, మే 0 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ ఆసుపత్రిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కరీంనగర్ జిల్లా కేంద్రానికివెళ్లే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతంలోని ఏర్పాటు చేసిన ఈ పిజియోథెరపీ ఆసుపత్రిలో గోపాల్రావుపేట్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెరవేణి తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ పిండి సత్యం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జువ్వాజి హరీష్ మాజీ ఎంపీటీసీ మడ్డి శ్యాంసుందర్ కాంగ్రెస్ నాయకులుముంజల రాములు గౌడ్ రేణిగుంట బాపు రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు



**గంగాధర, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఈ రోజు రామడుగు మండలం వెధిర గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మీపతి రమాదేవి గార్ల కుమారుడు చంద్రశేఖర రావు మధుప్రియ గార్ల వివాహా మహోత్సవ వేడుక( అన్విత గార్డెన్స్ కరీంనగర్ ) లో జరగగా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామడుగు సింగిల్ విండో చైర్మన్ శ్రీ వీర్ల వెంకటేశ్వరరావు . ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి గారు, బిఆర్ఎస్ నాయకులు ఎల్లా జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, శనిగారపు అనిల్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు..

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బీజేపీ నాయకులు

**- కుల గణన అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం**



**ఏటూరునాగారం,మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం ఎదుట మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం నిర్వహించిన ముఖ్య అతిథిగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలకు న్యాయం జరగాలంటే కుల గణన తప్పనిసరి అని అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని రాష్ట్రాల్లో కొనసాగించాలని అమలు చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్ణ సంపత్, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు, దుర్గం దుర్గారావు, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, చెన్న ప్రశాంత్, ఎర్రల్ల శ్రీకాంత్, బోడ రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ దుర్గం శ్రావణ్ పాల్గొన్నారు

## 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేయలేని కులగణనను దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ నేతృత్వంలో సాధ్యమవుతోంది



**గంగాధర, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో బీజేపీ గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.భారతదేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతో పాటు కులగణనను నిర్వహించాలని తీర్మానించారు.తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన తప్పుల తడకగా మారిందని, మళ్లీ లెక్కిస్తామని చెప్పినప్పటికీ, వారు దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించారని విమర్శలు వచ్చాయి. అధికారం కోల్పోయిన తర్వాత విమర్శలకే పరిమితమైపోయారు.ఇదే సమయంలో మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు అన్ని కులాల ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ కులగణన 'సమ్మిళిత వృద్ధి'కి బలం చేకూరుస్తుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్‌లో జనాభా, కులగణనను ప్రారంభించి, రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా గంగాధర మండలంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాకిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుం. నారాయణ, సర్వ్ శ్రీను, శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, బొమ్మకంటి రాజిరెడ్డి, గుండెల్లి మల్లేశం, వొడ్నాల రాజు, బైరి ప్రభాకర్ రెడ్డి, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, ఆకుల మనోహర్, గాలి పెల్లి శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, పెరుక శంకర్, కట్ల శ్రీనివాస్, గరిగంటి సుమన్, శంకర్, పొన్నం శ్రవణ్, బూత్ అధ్యక్షులు కడపల తిరుపతి, ముదాం అనిల్, వోజ్జ సందీప్, వెంకటస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పురమల్ల శ్రీనివాస్‌ను పార్టీ నుండి బహిష్కరించాలని పిసిసి అధ్యక్షునికి ఫిర్యాదు చేసిన అర్బన్ బ్యాంక్ సభ్యులు



**హైదరాబాద్,మే2(పీసీడబ్ల్యూ న్యూస్)** : తేదీ:24-4-2025 రోజున జరిగిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో ఇద్దరు దొంగలు ఉన్నారని పార్టీ పదవుల పై నేను పంపే నివేదికను అడ్డుకుంటున్నారు ఆ దుర్మార్గుడు అని బహిరంగంగా పార్టీ ఇంచార్జ్ విశ్వనాథ్ ముందు మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు ముందు మరియు మీడియా ముందు పరుషముగా మాట్లాడి పార్టీ పరువును తీయడానికి ప్రయత్నించాడు. గతంలో కూడా కరీంనగర్ నియోజకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడు కూడా పార్టీ పెద్దలను బహిరంగంగా విమర్శించాడు. అప్పుడు కూడా షోకాస్ నోటీస్ ఇచ్చి ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో మరింత రెచ్చిపోయి పార్టీ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నాడు. టిఆర్ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నాడు.కరీంనగర్ నియోజకవర్గంలో పార్టీని నామరూపాలు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడు దయచేసి. నిన్నటి సంఘటనపై పూర్తి వివరాలు తీసుకొని పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పురముల శ్రీనివాస్ ను అసెంబ్లీ ఇంచార్జ్ పదవి నుండి తొలగిస్తూ అలాగే పార్టీ నుండి సస్పెండ్ చేయవలసిందిగా మిమ్ములను మేము కోరుతున్నాము అని అర్బన్ బ్యాంక్ సభ్యులు పీసీసీకి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరినారు. వినతిపత్రం అందజేసిన వారిలో కరీంనగర్ సహకార కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు ముక్క భాస్కర్, మార్క రాజు, నాగుల సతీష్, బొమ్మ రాతి సాయి కృష్ణ, ముద్దసాని క్రాంతి, ఏ విద్యాసాగర్, బి లక్ష్మణ్ రాజు, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో భరోసా: మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి



**గంగాధర, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 21 లక్షల 16 వేల 500 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.21 లక్షల 16 వేల 500 ల ఆర్థిక సహాయం మంజూర అయింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు ఏఎంసీ చైర్మన్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్ ,సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.

## పడాల రాహుల్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న గట్టు ప్రశాంత్, కిమ్ ఫహద్ పై చర్యలు తీసుకోవాలి...

**● వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన యూత్ కాంగ్రెస్ నేతలు**



**కరీంనగర్,మే2(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్ వసూల్ దందా చేశారని ఫేక్ న్యూస్ పై దిన పత్రికల్లో వచ్చిన కథనాలను ప్రచురించి సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారం చేస్తూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్నారని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విధంగా సోషల్ మీడియా మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తున్న యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్, మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ అనే సదరు యువజన కాంగ్రెస్ నాయకులపై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా గజన్ నాయక్ , యువజన కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు కసీఫ్ మీర్జా,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ సూఫియాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌతమ్ రెడ్డి, జాప శ్రవణ్ రెడ్డి, మేడి రాజు,జెట్టి విశ్వేశ్వర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ దాసరపు తదితరులు ఉన్నారు.

## చెంతకు వస్తా చింతలు తీరుస్తా..: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**● ఆలోచన అద్భుతం: సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి..**







**బెజ్జంకి,మే02(పీసీడబ్ల్యూ న్యూస్):** సమస్యలు పరిష్కారం కావడంలేదని చింత పడవద్దని, ఇకనుంచి ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తీరుస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించగా, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన వివరించారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లకుండా ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో సమస్యలను నమోదు చేస్తే మీ గ్రామానికి వచ్చి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించి అడిగిన తట్టుకోగానే నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం దోహదపడు తుందని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలు వినడానికి వాటిని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి మాట్లాడుతూ ప్రజలకు చేరువ కావాలన్న ఆలోచన అద్భుతమని ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అభినందించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో భూ సమస్య కీలకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. భూ సంపస్యలకు భూభారతి చట్టంతో పరిష్కారాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించామన్నారు భూ రికార్డుల సవరణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యానికి ఆదరణ లభిస్తుందని అంతేకాకుండా ప్రజలు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని తినగలుగుతున్నారని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని కలెక్టర్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పదవ తేదీలోగా సాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇస్తామని ఆయన చెప్పారు. ఎస్సీలకు అసైన్మెంట్ భూముల పంపిణీ కోసం ప్రతిపాదనలు పంపించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్, రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు బైరి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ప్రజలను పీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై వారు చేస్తున్న దోపిడీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి...

**- రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి CPI ML మాస్ లైన్ ప్రజా పంథా విజ్ఞప్తి**



**గోదావరిఖని,మే02(పీసీడబ్ల్యూ న్యూస్):** గోదావరి ఖనిలో మెడికల్ మాఫియా రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నది. కోల్ బెల్ట్ ప్రాంతంలో ప్రధానంగా సింగరేణి గని కార్మికుల శ్రమను దోచుకోవడమే ప్రధాన ధ్యేయంగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పనిచేస్తున్నాయి. గోదావరిఖనిలో ఉండే ఏ ఒక్క ఆసుపత్రి కూడా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయడం లేదనేది పచ్చి వాస్తవం. అనేక సంఘటనలు గోదావరిఖనిలో చోటుచేసుకుంటున్నాయి వైద్యం వికటించి చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గోదావరిఖని కి స్లిప్పర్లతో వచ్చిన డాక్టర్లు నేడు గోదావరిఖని ప్రజల సొమ్మును దోచుకుని కోట్లకు రూపాయల ఆస్తులు సంపాదించుకునే స్థాయికి చేరుకున్నారు. రాజకీయ పైరవీలతో కొంతమంది డాక్టర్లు అయితే రాజకీయ అవతారమెత్తి ఒక అడుగు ముందుకేసి కొనసాగుతున్నారు. రాజకీయ అవతారమెత్తిన ఒక ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ అనుమతులు ఒకచోట ఆసుపత్రి నిర్వహణచోట కొనసాగిస్తూ ప్రభుత్వాన్ని సైతం తప్పుదారి పట్టిస్తున్నారు. ఒక్క ఆస్పత్రిలో కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పార్కింగ్ గాని ఫైర్ సేఫ్టీ గాని కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్న దాఖలాలు ఉన్నాయి ఎప్పుడో తనిఖీకి వచ్చిన అధికారులను నయానో భయానో బెదిరించడం వారిని తనిఖీలకు రాకుండా చూడడం వీరి పరిపాటుగా మారినది ప్రజా ప్రతినిధులు సైతం ప్రభుత్వ వైద్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని కోరుతున్నాం. ప్రభుత్వం వైద్యాన్ని ప్రోత్సహించి ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని కోరుతున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోదావరిఖనిలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలపై వారి అక్రమ సంపాదనలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాండీఎంహెచ్ఐపై దాడిని ఖండిస్తున్నాం.డీఎంహెచ్ ఓ అన్న ప్రసన్నపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు వైద్యులు, పలు రాజకీయ నాయకులు పేర్కొ న్నారు. దళిత వైద్యాధికారిని చంపుతామని బెదిరించడం హేయనీయమైన చర్య. గోదావరిఖని లక్ష్మీ నగర్ స్వతంత్ర చౌక్ లోని శ్రీమమత హాస్పిటల్ లో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్ ప్రభుత్వని బంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్నారని కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నను హాస్పిటల్ యాజమాన్యం స్కానింగ్ సెంటర్ కు తాళం వేసి ఎవరి అనుమతి తీసుకొని వచ్చి తనిఖీ చేస్తున్నావ్ అంటూ బెదిరిస్తూ సీజ్ చేయకుండా తాళం వేసి నానా హంగామా సృష్టించారన్నారు. ఒక దశలో ఆమెను భయభ్రాంతులకు గురి చేశారని వారన్నారు. స్కానింగ్ సెంటర్ తాళం పగల గొట్టి చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ చేస్తు న్నహాస్పటల్ చీకటి బాగోతాన్ని బయట పెట్టి స్కానింగ్ సెంటర్ సీజ్ చేసి పంచనామా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్న తరుణంలో ఐఎంఏ కు చెందిన డాక్టర్. మరో ముగ్గురు వైద్యులు, మమత హాస్పిటల్ యాజమాన్యం కలిసి డీఎంహెచ్ఓపై దాడికి పాల్పడ్డారన్నారు.ఆమెను దుర్భాషలాడుతూ పంచనామ రిపోర్టును చించివేసిచంపుతామని బెదిరించడం దుర్మార్గమైన చర్య అని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిప క్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. డిఎంహెచ్వో అన్న ప్రసన్న పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి....

- ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు....
- సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం..
- తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి.








**కరీంనగర్,మే02(పీసీడబ్ల్యూ న్యూస్):**ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం, లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్, దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం, పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధత తో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు. సత్యం, కచ్చితత్వం, నిస్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనిని , అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య , గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్, విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు, కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

- ఆపదలో ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్
- పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధానలక్ష్యం
- మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వరం లాంటిదని, వారి కుటుంబాలకు ఎంతో భరోసానిస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు హసన్పర్తి మండల, 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల కు సంబందించిన కళ్యాణ లక్ష్మీ, షాధీ ముబారక్ 37 మంది లబ్దిదారులకు రూ. 37లక్షల 3వేల 712 రూపాయల విలువ గల చెక్కలను, 55వ డివిజన్ కు సంబంధించిన 6 మంది లబ్దిదారులకు రూ. 1లక్ష 74వేల 500 రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనువర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూ వరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని కేఆర్ నాగరాజు గారు అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళు న్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల మరియు 1, 2, 55, 56, 65, 66 డివిజన్ల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తప్పక తీసుకుంటాం..

- పట్టా,ఆర్ ఓఎఫ్ఆర్ భూమిలలో మట్టి తోలుకోవాలన్నా... అనుమతులు తప్పని సరి.
- పిసిడబ్ల్యూ కథనాలకు స్పందన
- బయ్యారం తహాశీల్దార్ బి.విజయ..





**బయ్యారం,మే 2(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో అక్రమ మట్టి తవ్వకాల మట్టి దొంగలపై పి సి డబ్ల్యూ దినపత్రికలో ఏప్రిల్ నెల 24 నుండి 29 వరకు వరుస కథనాలను అందిస్తున్న విలేకరులతో బయ్యారం తాహాశీల్దార్ బి.విజయ శుక్రవారం స్పందించి మాట్లాడుతూ... సోలం వారి కుంటలో మరియు మండలంలో ఏ ఇతర కుంటలలో,చెరువులలో రెవిన్యూ భూములలో,రైతు పట్టా భూములకు సంబంధిత శాఖల అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలించడం నేరమని,సోలేం వారి కుంటలో మట్టి తవ్వాకాలు జరిపిన వారికీ ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. సోలెం వారి కుంట రెవెన్యూ పరిధిలోని 204 సర్వే నెంబర్ లో కలిగి ఉన్నట్లు సర్వేయర్ తో సర్వే చేసినట్లు తెలిపారు.ఆ సర్వే నెంబర్లో చిన్నపాటి కుంట ఉండటంతో దానిని గుర్తించి మండల ఇరిగేషన్ అధికారులకు, మైనింగ్ అధికారులకు పత్రిక కథనాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించామని తెలిపారు.వారిచ్చే సమాచారాన్ని బట్టి సోలెంవారికుంటలో మట్టి తవ్వాకాల జరిపిన వారు ఆ మట్టి ఎక్కడికి తరలించారు.కుంటలో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగింది,అనే దానిని సర్వే చేపట్టి,పరిశీలించి దర్యాప్తు చేపట్టి చట్టపరంగా అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని తగు నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు.దీనిపై ఇరిగేషన్ సబ్ డివిజనల్ అధికారి కృష్ణ ను వివరణ కోరగా సోలెం వారి కుంట మా పరిదిలో లేదు.చిన్న కుంట జాతీయ ఉపాధి హామీలో నిర్మాణం జరిగింది.ఈ ప్రాంతం బయ్యారం రెవిన్యూ పరిధిలోనే ఉన్నట్లు సమాచారం.మా పరిదిలో ఉంటే ఎప్పుడో తగు చర్యలు తీసుకునే వాళ్ళం అని అన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 4వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుండగా.., జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీ లు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి....

**- తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మే 02(పీసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీ లకు కూలీ డబ్బులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు. మన్నెంపల్లి శివారు పొగాకులపల్లి నుండి రామక్రిష్ణ కాలనీ వరకు జరుగుతున్న మట్టి రోడ్ ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు.మూడు వారాలుగా చేసిన పనులకు కూలీ డబ్బులు రావడం తెలపగా వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడినట్లు అధ్యక్షులు పేర్కొన్నారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు కూలీలకు మజ్జిగ పాకెట్ల ను పంపిణీ చేసారు.బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్,గుంటి శ్రీధర్,వేల్పుల ఓదయ్య, మోతే నారాయణ, దుర్గుంటి శేఖర్ రెడ్డి,సిద్ధ శ్రీనివాస్, పాములగారి రాజ్ కుమార్, కామెర వెంకటేష్,నాంపెల్లి కొమురయ్య, నిమ్మనగొట్టు అంజయ్య, రామంచ నర్సయ్య, రాజయ్య,ఎలుక జ్యోతి పాల్గొన్నారు.

## యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించిన హన్మకొండ జిల్లా జడ్జి

**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ నగరంలోని రెండవ డివిజన్ రెడ్డిపురం రోడ్డులో గల జ్యోతిర్లింగాల కాలనీలో అడ్వకేట్ పి. ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ అథారిటీ అఫ్ హైదరాబాద్ యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను శుక్రవారం హన్మకొండ జిల్లా జడ్జి పట్టాభి రామారావు, డిస్ట్రిక్ట్ లిగల్ సర్వీస్ అథారిటీ,సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే ముఖ్య అతిథిలు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగర చుట్టుపక్కల ప్రాంతాలలో భూమి సమస్యలు , ఇతర సమస్యలు వచ్చిన మీడియేషన్ సెంటర్ ను సంప్రదించవచ్చని అన్నారు . పోలీస్ స్టేషన్ లలో ఎక్కువ సమస్యలు వస్తే ఇక్కడికి పంపించవచ్చని లేదా తప్పనిసరిగా అనుకుంటే కోర్ట్ ద్వారా పరిస్కారం చేసుకోవచ్చని అన్నారు. మీడియేషన్ సెంటర్ లో అందరికి న్యాయం జరిగేలా చూడాలని మీడియేషన్ సెంటర్ కు వెళ్తే సమస్యలు పరిస్కారం అవుతాయాని ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సై శ్రీకాంత్, మీడియేటర్స్ దివ్యరెడ్డి, యాదగిరి, రాజేంద్రప్రసాద్, దండు మోహన్ న్యాయవాదులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారు

● నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టింది.. నిరుద్యోగ భృతి అటకెక్కించింది... ● ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయడంలో విఫలమైంది ● రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి

● ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతల్లా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ● కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవు.. ప్రజల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్... ● బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...





**కరీంనగర్,మే02(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పరమాన్నం పెడతామని, నేడు అందరికీ పంగనామాలు పెడుతుందని, 16 నెలల్లో ఏ ఒక్క హామీని, 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను నిలువుల మోసం చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం కరీంనగర్ జిల్లా ప్రబారి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం రోజున కరీంనగర్లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ ఆధ్వర్యంలో యువ మోర్చా ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో కోతలు కోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎగవేతలను మొదలుపెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని ఏ వర్గాన్ని విడిచిపెట్టకుండా అందరికీ అన్ని ఇస్తామని , అందర్నీ ఆదుకుంటామని మాయమాటలు చెప్పి మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల భృతి ఇస్తామని, వారి నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రజాపాలనలో అప్లికేషన్, మీ సేవలో అప్లికేషన్, గ్రామసభల్లో అప్లికేషన్ లు పెట్టుకో వాలని కాంగ్రెస్ సర్కార్ ప్రజలను గోస పెట్టింది తప్ప ప్రజలకు న్యాయం చేసిందేవిలేదన్నారు. ముఖ్యంగా ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ చేయకపోవడం వల్ల, కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 16నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. మోసాల పునాదిపై ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలనీ. ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.ఇండ్ల విషయంలో ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చి , ఏడాదిన్నర కాలమైన ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళు ళ్లు ఏమీ లేవని ఆయన ఆరోపించారు.ఎస్సీ,ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పటివరకు ఒక ఇల్లు కట్టించలేకపోయారన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో కూలీలందరికీ న్యాయం చేస్తామని చెప్పి ఇప్పుడు కొందరు మాత్రమే ఇస్తామని మాట మార్చిందన్నారుపేదోళ్ళకు, అర్హులైన వారందరికీ ఇళ్ళు , రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగిస్తుందని , ఏడాదిన్నరకి తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.కాంగ్రెస్ నాయకుల తప్పులకు అధికారులు బలవుతున్నారనీ, గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీస్తున్నారని తెలిపారు.రూ.2500 మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారని, అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రతి ఊళ్లో ప్రశ్నించే పరిస్థితి కొని తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ యే నన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ పై చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు బీజేవైఎం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేయడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగాసూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు శశిధర్ రెడ్డి, శ్రీరాముల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,సంపత్,అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండి సాగర్,వినయ్,వంశీకృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు..



## మందుబాబుల ఆగడాలను అడ్డుకోండి...

- పోలీసులకు పిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మే 02(పీసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని జెడ్ పీ పాఠశాల ఆవరణలో రాత్రి పూట సీసా లు పగులగొట్టి చిందర వందర చేస్తున్న మందుబాబుల ఆగడాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శుక్రవారం ఎల్ఎండి ఎస్ఐ వివేక్ కు పిర్యాదు చేసారు. సుమారు 10 ఎకరాల ఆవరణలో ఉన్నటువంటి పాఠశాల లో చీకటి వేళ అయిందంటే చాలు మందుబాబులు పాఠశాలను అడ్డాగా చేసుకొని జల్సా మత్తులో అక్కడ ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను కూడా ధ్వంసం చేస్తున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. పోలీసులు నిఘా పెట్టి గట్టి చర్యలు తీసుకోవాలని బీజేపీ మండ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఎస్ఐ ను కోరారు.బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి సాగర్, వేల్పుల ఓదయ్య,మావురపు చందు,బొడ్డు శ్రీనివాస్కొంటు శృజన్ తదితరులు పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్

**రామడుగు, మే 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రం కు సంబంధించిన సీఎంఆర్ చెక్కులు శుక్రవారం రోజున పంపిణీ చేశారు వివిధ అనారోగ్యం కారణాలతో 72 మందికి సీఎంఆర్ కోసం దరఖాస్తు చేసుకోగా రూపాయలు 17 లక్షల 72,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ) మాట్లాడుతూ. సి ఎం ఆర్ ఎఫ్ పేదలకు వరమని అన్నారు పేదల, ఆరోగ్యానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గ్రామ శాఖల అధ్యక్షులు రవీందర్ బాపరాజు లక్ష్మీనారాయణ పోచయ్య సంజీవి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## దేశవ్యాప్త కులగనన చారిత్రాత్మక నిర్ణయం

● బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్త కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు గత రెండు రోజుల క్రితం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగనన చేయడం హర్షించదగ్గ విషయమని చిట్యాల మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బీసీలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రుణపడి ఉన్నారని ఎన్నో సంవత్సరాలుగా బీసీలను జెండాలు మోసే బానిసలుగానే వివిధ రాజకీయ పార్టీలు చూసాయని కానీ భారతీయ జనతా పార్టీ బీసీలకు రాజ్యాధికారం అందాలని ప్రతి ఒక్క బిసి రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆశించి ఈ రోజున ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ గారికి రుణపడి ఉన్నారని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ గజనాల రవీందర్ ఓదెల శ్రీహరి నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదం శ్రీకాంత్ అనుప మహేష్ వల్లల ప్రవీణ్ కేంసారపు ప్రభాకర్ రావుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ మేధా జూనియర్ కళాశాలలో ఉచిత విద్య




**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంచి సువర్ణవకాశం. ఐఐటి, మెడికల్ కోచింగ్ కు రాష్ట్రంలోనే అగ్ర గ్రామీ విద్యా సంస్థ అయిన శ్రీ మేధా జూనియర్ కళాశాల లో విద్యార్థులు అడ్మిషన్ పొంది, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీ మేధా జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ ఒక ప్రకటనలో తెలిపింది.ఐఐటి, మెడికల్ సీట్లను సాధించడమే లక్ష్యంగా పోచమ్మ మైదాన్- వరంగల్ శ్రీ మేధా జూనియర్ కళాశాల లో నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అదే విధంగా 10వ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే శ్రీ మేధా జూనియర్ కళాశాల లక్ష్యమన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ మేధా జూనియర్ కళాశాల లో ఉచితంగా అడ్మిషన్ ఇస్తామని తెలిపారు. ఇందులో 540 మార్కుల నుండి 560 మార్కులు సాధించిన విద్యార్థులకు 55%, 520 నుండి 540 మార్కులు సాధించిన విద్యార్థులకు 45%, 500 నుండి 520 మార్కులు సాధించిన విద్యార్థులకు 35% ఫీజులో రాయితీ ఉంటుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ మేధా జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ పేర్కొన్నారు.

## ఘనంగా భద్రకాళి అమ్మవారు, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం

● పట్టు వస్త్రాలు సమర్పించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి



**హనుమకొండ, మే 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి అమ్మవారు, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భద్రకాళి అమ్మవారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. భద్రకాళి, భద్రేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులతో కలిసి వారు తిలకించారు. వేద పండితులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి అమ్మ వారి కళ్యాణోత్సవంలో పుర ప్రముఖులతో పాటు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు తోరూర్ బస్ డిపోలో రాజధాని ఏసీ బస్సును ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**తొర్రూరు ప్రతినిధి, మే 2(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ రీజినల్ లోని తోరూర్ బస్ డిపోకు ఇంతటి మహర్దశ వస్తుందని ఎవరు ఊహించలేదు. అలనాడు తొర్రూర్ లో బస్సు డిపో ప్రారంభించక ముందు కుందూరు సోమవారం నుండి మహబూబాబాద్ వరకు అశోక లేలాండ్ ప్రైవేటు బస్సులోనే చూసాం అంటున్నారు ప్రయాణికులు. తొర్రూర్ లో బస్ డిపో ప్రారంభించిన అనంతరం వరంగల్ మరియు ఖమ్మం కొన్ని పల్లెలకు నడిచే ఎర్ర బస్సులు ఏపీఎస్ఆర్టీసీలో ఉండేవని గుర్తు చేశారు. తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నుండి అనేక డిపోల బస్సులు ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల,కరీంనగర్, ఖమ్మం,మధిర, హైదరాబాద్, చెంగిచెర్ల, సూర్యాపేట, నల్గొండ, పరకాల ఇలా పలు డిపోల నుండి తోరూర్ బస్టాండ్ కు వచ్చే వాటిని చూస్తున్నాం. ప్రస్తుతం తోరూర్ బస్ డిపోలో పల్లె వెలుగు,సూపర్ ఎక్స్ప్రెస్,సూపర్ డీలక్స్,సూపర్ లగ్జరీ బస్సులు మాత్రమే ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఏసీ రాజధాని బస్సు కూడా తోరూర్ బస్ డిపోలో చే రినందుకు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని నెలల క్రితం నుండి హనుమకొండ డిపోకు చెందిన ఏసీ రాజధాని బస్సు సాయంత్రం సమయంలో హన్మకొండలో బయలుదేరి తొర్రూర్ బస్టాండ్ ద్వారా ఖమ్మం చేరుకుంటుంది. అలా ఏసీ రాజధాని బస్సును మొదట ఈ ప్రాంతంలో హనుమకొండ డిపో వారు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఏసీ రాజధాని బస్సు ను నేడు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం తొర్రూర్ నుండి హైదరాబాద్, ఉప్పల్ రింగ్ రోడ్, జగద్గిరిగుట్ట వరకు రోజుకు 35 ట్రిప్పులు తొర్రూర్ బస్టాండ్ నుండి వెళ్లి రావటం జరుగుతుంది. నూతనంగా ప్రారంభిస్తున్న ఏసీ రాజధాని బస్సును బెంగళూరు లేదా తిరుపతి ప్రాంతాలకు నడిపిస్తే మంచి ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.



## దేవాలయంలో స్వామి పూన ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఆహ్వానం...



**కరీంనగర్ జిల్లా మే 02(పిసి డబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ని మరియు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ వైస్ ప్రెసిడెంట్ నందెల్లి మైపాల్‌ని కూడా కలిసి మే 23న కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలోని శ్రీ స్వయంభు పాంబంధ పంచముఖ హనుమాన్ దేవాలయంలో స్వామి పూన ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా గంగుల కమలాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను ఇచ్చి ఆహ్వానించారు.

**అధికార పార్టీ నేతలే అధికారులను**

## బెదిరించడం విడ్డూరం

**• రామగుండంలో పరిపాలన గాడి తప్పింది • రాబోవు కాలం కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారు: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని:మే 02(పిసి డబ్ల్యూ న్యూస్):** రామగుండంలో పరిపాలన గాడి తప్పిందని, అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుందనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుండి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని అన్నారు. ఇటీవల అంతర్గాం మండల తహసీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి పంపించడం జరిగిందని, ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డిఎంహెచ్ఓ అధికారిని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైంది కాదన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యులపై దాడి చేయించి ఇక్కడ నుండి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ, డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడటం దయ్యాలు వేదాల వల్లించడంలా ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. ఈ మెడికల్ కళాశాల ద్వారా వేల మంది నిరుపేదలు నిత్యం ఉచితంగా వైద్యం పోందుతున్నారని అన్నారు. ఇప్పటికైన రామగుండం ఎమ్మెల్యే పాలనపై దృష్టి సారించాలని, అధికారులను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నడిపెల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి రెడ్డి, నూతి తిరుపతి, పిల్లి రమేష్, జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్ గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, కర్రీ ఓదేలు, ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఎడ్ల బండ్లకి దారివ్వండి రైల్వే అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**ధరూర్, మే 02(పిసి డబ్ల్యూ న్యూస్):** గద్వాలలోని ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో రైతులు తమ వ్యవసాయ భూములలోకి రైతులు వెళ్ళడానికి రైల్వే అధికారులు నిరాకరించడంతో రైతులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారిని ఆశ్రహించడం జరిగింది. ఈ విషయమై ఎమ్మెల్యే గారు జాంపల్లి గ్రామాన్ని చేరుకొని రైల్వే ట్రాక్ ను పరిశీలించి, రైల్వే ట్రాక్ వెంబడి దాదాపు రెండు వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రలకు రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో వెళ్ళడాన్ని రైల్వే అధికారులు నిరకరించడం సరైంది కాదని రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి రైతుల పట్ల న్యాయంగా వ్యవహారించాలని రైతులను తమ వ్యవసాయ క్షేత్రాకు వెళ్ళడానికి ఎటువంటి ఆటంకాలు చేయవద్దని కోరారు రైల్వే అధికారులు స్పందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు

# నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

**• అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు పెన్నులు,పెన్సిళ్లు తీసుకురావొద్దు • పరీక్షా కేంద్రంలోనే అభ్యర్థులకు పెన్నులు అందజేత • ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష పై అభ్యర్థులకు పలు సూచనలు చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ, మే 2(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు, వరంగల్ పరిధిలో 1పరీక్షా కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య వెల్లడించారు.

# ప్రభుత్వ విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

**• తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**రామడుగు, మే 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యా సంస్థ సహకారంతో రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లో నూ రాణించాలన్న ఆలోచనతో చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇస్తోందని తెలిపారు. గత నెల 24 నుండి శిక్షణ ప్రారంభమైందని తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తాసిల్దార్ రాజేశ్వరి, ప్రభుత్వపాఠశాలలవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మోదీ చిత్రపటానికి ఖనిలో పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**• కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది**

**• కులగణనకు కాంగ్రెస్, వామపక్షాలు తొలి నుంచి వ్యతిరేకం: బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి**

**గోదావరిఖని:02(పిసి డబ్ల్యూ న్యూస్):** భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అందమల్ల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి రామగుండం బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని, ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వందేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుందన్నారు.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం అని, బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది అన్నారు. ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చామని, అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉందనీ, అది కేవలం రాజకీయంగా వారి స్వార్థం కోసం చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదని, 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే2011ను నిర్వహించారన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయని వారు ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగ బద్దంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండు బోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్ నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్, తడగొండ నర్సయ్య, అందె రాజకుమార్ చారి, బుంగ మహేష్, శివరామ కృష్ణ, ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం, దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి చరణ్, మబ్బు శివ, అయితే పవన్, శివకుమార్,తోకల రాజు, కన్నూరి రజినీకర్, జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలి

**• పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపెల్లి:మే 02(పిసి డబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 , అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు.

# పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర




టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ– సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ–మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.

# రెండు ఓటీటీల్లోకి ఓదెల-2 మూవీ

ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటీటీలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు– సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు– ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.







# బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల

కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్–టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.




# నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో: అజిత్

కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు–న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷–లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు–డయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు–ంబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు–దలతో అన్నిటిపై పట్టు–సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

# తొలి రోజు కళ్లు బయర్లు కమ్మే కలెక్షన్స్.. హిట్ 3 ఎంత వసూళ్లు రాబట్టింది అంటే..!

నేచురల్ స్టార్ నాని హీరోగా, నిర్మాతగా అదరగొడతున్నాడు. కోర్ట్ సినిమాతో నిర్మాతగా పెద్ద హిట్ సాధించిన నాని తాజాగా హిట్ 3తో నటుడిగా మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. హిట్ ఫ్రాంచైజీలో భాగంగా శైలేష్ కొలను తెరకెక్కించిన సైకో థ్రిల్లర్ హిట్ 3 మే 1న భారీ ఎత్తున రిలీజ్ అయింది. మూవీ ప్రమోషన్స్ జోరుగా, సాగాయి. ట్రైలర్ చూసే మూవీ సూపర్ హిట్ అవుతుందనే అంచనాకి వచ్చారు ఫ్యాన్స్. మేడే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం మొదటి ఆట నుండే పాజిటివ్ రివ్యూస్ అందుకుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో నాని కనిపించి ప్రేక్షకులకి మంచి మజాని అందించాడు.హిట్ 3 చిత్రం దేశ వ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్ లోనూ సందడి చేస్తుంది. ప్రీ బుకింగ్స్ లోనే హవా చూపించిన ఈ సినిమా విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తుంది. ఈ సినిమా తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.43 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బుక్ మై షోలో ఫస్ట్ డే రెండు లక్షల కంటే ఎక్కువ టికెట్స్ అమ్ముడు అయ్యాయని తెలిసింది. నాని కెరీర్‌లో బెస్ట్ గ్రాసర్‌గా రికార్డ్ క్రియేట్ చేసిందని తెలియజేశారు. మొదటి రోజు చిత్ర ఆక్యుపెన్సీ క్రమేపి పెరిగింది. మార్నింగ్ షోస్ ఆక్యుపెన్సీ ఆల్మోస్ట్ 80 పర్సెంట్ ఉండగా, మధ్యాహ్నం నుంచి థియేటర్లకు ఎక్కువ మంది జనాలు రావడంతో మ్యాట్నీ 92 పర్సెంట్, ఈవెనింగ్ షోస్ 91 పర్సెంట్ ఆక్యుపెన్సీ నమోదు చేశాయి.నాని, శైలేష్ కొలను కాంబినేషన్ లో తెరకెక్కిన సైకో థ్రిల్లర్ మూవీ హిట్ 3. నాని ఈసినిమాను నిర్మిస్తూ.. నటించాడు ..మాస్ పల్స్‌కు తగ్గట్టుగా హిట్ 3ని డిజైన్ చేశాడు శైలేష్ కొలను. డైరెక్టర్ స్ట్రాటజీ బాగా పనిచేయడంతో మూవీ మంచి హిట్ అయింది. మాస్ ఏరియా నుంచి హిట్ 3 సినిమాకు అదిరిపోయే కలెక్షన్లు రావడం పక్కా అంటున్నారు. అంతే కాదు ఓవర్సీస్ లో కూడా ఈసినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండడంతో అక్కడ కూడా ఈ చిత్రం సరికొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ఏది ఏమైన హిట్ 3 తొలి రోజు సాధించిన కలెక్షన్లను చూసి నాని టీమ్ మురిసిపోతున్నారు. ఈ సినిమా దెబ్బకు నాని టైర్ 1 హీరోల లిస్ట్ లోకి వచ్చినట్టే అంటున్నారు. చెప్పి మరీ హిట్స్ కొడుతున్న నాని అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు.




# హిట్ టాక్ దక్కించుకున్న రైడ్–2




ఇటీవలి కాలంలో బాలీవుడ్ చిత్రాలు పెద్దగా సక్సెస్ సాధించింది లేదు. ఖాన్ హీరోల సినిమాలకి కూడా ఆదరణ దక్కడం లేదు. దాంతో బాలీవుడ్ పని ఖతమైనట్టే అని అందరు అనుకుంటున్నారు. కాని ఇప్పుడు సీనియర్ హీరో అజయ్ దేవగణ్.. బాలీవుడ్‌కి ఊపిరి పోసాడు. ఆయన నటించిన రైడ్ 2 చిత్రం మంచి హిట్ టాక్ దక్కించుకోగా, తొలి రోజు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లే రాబట్టింది. అజయ్ దేవగన్, రితేష్ దేశ్‌ముఖ్ నటించిన రైడ్ 2 చిత్రం మొదటి రోజు 18.25 కోట్ల వసూళ్లు సాధించింది. రైడ్ 2 మూవీ 2018లో వచ్చిన రైడ్‌కి సీక్వెల్ గా రూపొందింది. రైడ్ 2 చిత్రం ఐటీ– రైడ్స్ ప్రధానంగా తెరకెక్కగా, ఇందులో సౌరభ్ శుక్లా విలన్ పాత్ర పోషించారు. అదే సమయంలో, రైడ్ 2లో రితేష్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటించారు. దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా రైడ్ 2 చిత్రాన్ని 48 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించగా, ఈ చిత్రానికి భూషణ్ కుమార్, అభిషేక్ పాఠక్, కృష్ణ కుమార్ నిర్మాతలుగా వ్యవహరించారు. వాణీ కపూర్, రజత్ కపూర్, సౌరభ్ శుక్లా, సుప్రియా పాఠక్, అమిత్ సైల్, యశ్‌పాల్ శర్మ, గోవింద్ నామ్‌దేవ్, బ్రిజేంద్ర కాలా ప్రధాన పాత్రల్లో నటించారు. తొలి రోజు ఈ చిత్రం మంచి వసూళ్లే రాబట్టగా, వారాంతంలో మరిన్ని వసూళ్లు రాబడుతుందని అంటున్నారు. రైడ్ 2 జోరు చూస్తుంటే మొదటి వారాంతంలోనే బ్రేక్ ఈవెన్ అవుతుందనే ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బాలీవుడ్ సినిమా ఇటీ–వల బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్న నేపథ్యంలో రైడ్ 2 చిత్రం ఊపు తెచ్చేలా కనిపిస్తుంది. రైడ్ 2 సినిమాకు ఏకపక్షంగా హిట్ టాక్ రావడంతో నార్త్ ఇండియాలో ప్రేక్షకుల సానుకూలంగా స్పందించారు. ఓవర్సీస్‌లో ఈ సినిమా 5 కోట్ల మేర వసూళ్లు సాధించవచ్చు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దాంతో ఈ సినిమా తొలి రోజు 20 నుంచి 22 కోట్ల మధ్య కలెక్షన్లు రాబట్టినట్టు– అర్థమవుతుంది.

# స్పిరిట్ కోసం వంగా ముమ్మర యత్నాలు



ప్రభాస్ నటించబోయే సినిమాలలో సందీప్ రెడ్డి వంగాతో చేస్తున్న స్పిరిట్ కోసం అభిమానులు ఎదురు చేస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కొత్త నటీనటులను ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు ప్రభాస్ ఫౌజీ. రాజసాబ్ షూటింగ్స్ పూర్తి చేసేలా జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. వీలైనంత త్వరగా స్పిరిట్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నాడు వంగా .ఈ సినిమాలో ఫస్ట్ టైం పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు ప్రభాస్. కానీ ఇప్పుడు ఈ సినిమాపై రకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ముందుగా రాజాసాబ్, ఫౌజీ సినిమాలను ఫినిష్ చేసి ఆ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమా స్టార్ట్ చేస్తాడని ఆ వెంటనే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో కల్కి 2 చేసి లైన్ లోనే సలార్ 2 ను కూడా చేసేలా ప్లానింగ్ జరుగుతోందట. ఇవన్నీ ఫినిష్ అయ్యాకే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ ఉంటుందని టాక్ నడుస్తోంది. అయితే ఇవన్నీ ఫేక్ అని విశ్వసనీయ సమాచారం. సందీప్ రెడ్డి వంగా మరే ఇతర సినిమాలు చెయట్లేదు. ఇటీవల ఆయన కథ చెప్పడానికి రెండుసార్లు చెన్నైకి వెళ్లి విజయ్ సేతుపతితో చర్చించారు. ప్రస్తుతం సేతుపతి గ్రీన్ సిగ్నల్ కోసం సందీప్ ఎదురు చూస్తున్నారు. అలాగే ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ సిట్టింగ్ చాలా కాలం క్రితం ప్రారంభమయ్యాయి. మరోవైపు లొకేషన్స్ వేటకూడా కొనసాగిస్తున్నాడు సందీప్. అందులో భాగాంగానే 4 స్థానాలను ఖరారు చేశారని కూడా తెలిపారు.